

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**- మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జిఒవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కండలేరులో 61.160 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జనవరి 18, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయానికి 61.160 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1380 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1580 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## మాతృ సంస్థలను మరువద్దు.. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**- మంత్రి నారాయణ**
**- బీవీఎస్ స్కూల్ ఆధునీకరణకు రూ.5.5 కోట్లు**
**- మంత్రి నారాయణ వెల్లడి**
**- నెల్లూరు మున్సిపల్ స్కూళ్లకు కార్పొరేట్ కళ**
**- 15 పాఠశాలల అభివృద్ధికి మంత్రి హామీ**
**- అక్షరాలు నేర్పిన బడికి అండగా నిలవండి**
**- పూర్వ విద్యార్థులకు మంత్రి పిలుపు**



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త –వైద్యం** విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలను మర్చిపోకూడదని, మాతృ సంస్థల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట బీవీఎస్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులతో కలిసి ఆయన పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 ఏళ్ల క్రితం ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల కోరిక మేరకు మంత్రి నారాయణ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మంత్రి నారాయణ కి ఘనంగా సత్కరించారు. నెల్లూరు నగరంలోని మొత్తం 15 మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే దాతలు, వ్యాపార వేత్తల సహకారంతో పలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వీఆర్ హైస్కూల్ అభివృద్ధి కోసం ఇప్పటికే 15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో బీవీఎస్ స్కూల్ ఆధునీకరణ కోసం 5.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కేవలం ఆర్థికంగానే కాకుండా పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచేందుకు పూర్వ విద్యార్థులు తమ మేధోపరమైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థికి మెరుగైన వసతులు అందించడమే తమ లక్ష్యమని మంత్రి నారాయణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏడవ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, కిన్నెర సాగర్, కిన్నెర కార్తిక్, వై.బుజ్జయ్య నాయుడు, డి.చలపతిరావు, చమ్మండి రాము, ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పి.సుబ్బయ్య, ధనుంజయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గర్వించదగిన మహానేత ఎన్‌టిఆర్





**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగు ప్రజలు గర్వించదగిన మహానేతే స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక మాగుంట పార్వతమ్మ ట్రంక్‌రోడ్డు, సెల్ఫీ పాయింట్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌టిఆర్ నటసార్వభౌముడుగా, రాజకీయాల్లో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన చేసిన సేవలు ఎన్నటికి మరువలేమన్నారు. రక్తదానం ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చునని ఇటువంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ పోతుగుంటి అలేఖ్య, టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, మొగిలి కల్లయ్య, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు,నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ పట్టణ అధ్యక్షులు అరమ వేదగిరిసుబ్బరాయుడు గుప్తా, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుజాతి రోషాన్ని పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

**- తెలుగుదేశం పార్టీని స్థాపించి భారత రాజకీయాల్లో సమూల మార్పులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు**
**- ఎన్టీఆర్ చూపిన బాటలో నడుస్తాం, వారి ఆశయాల సాధనకు కృషి చేస్తాం**
**- ఎమ్మెల్సీ బీద రవిచంద్ర**



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త –వైద్యం** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, చైర్మన్‌లు డాక్టర్ జెడ్ శివప్రసాద్, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మాజీ శాసనమండలి సభ్యులు బూదాటి రాధయ్య, తాళ్ళపాక అనురాధలతో కలిసి శాసనమండలి సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బీద రవిచంద్ర పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండతో నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ ఆత్మగౌరవానికి మరో పేరు ఎన్టీఆర్, తెలుగుజాతిని ఖ్యాతిని ప్రపంచ నలుదిశల చాటిచెప్పిన ఘనుడు ఎన్టీఆర్. రాష్ట్రానికి ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను వారి వర్ధంతి సందర్భంగా మరొక సారి మననం చేసుకున్నాం. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి వారికి నివాళులర్పించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా స్థానిక శాసనసభ్యుల నేతృత్వంలో ఎన్టీఆర్ కి నివాళులర్పిస్తూ వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

**- మూడు రోజుల్లో కేసు ఛేధన**



**నెల్లూరు క్రైమ్, జనవరి 18, ప్రభాతవార్త :** దొంగతనం జరిగిన 3 రోజుల వ్యవధిలో నెల్లూరు సంతపేట పోలీసులు కేసును ఛేధించగలిగారు. నిందితుడిని అరెస్ట్ చేసి, 70 గ్రాముల బంగారు హారం, ముడి బంగారు రికవరీ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం సంతపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డిఎస్పి దీక్ష వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు నెల్లూరు కామాటి వీధికి చెందిన శంకర్ మొండాల్ ముడి బంగారంతో ఆభరణాలు తయారు చేసే దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ నెల 14న రాత్రి సుమారు 03:30 గంటల నుండి ఉదయం 10.30 గంటల సమయం మధ్యలో గుర్తు తెలియని దొంగలు అతని దుకాణం తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి ఒక బంగారు హారము, ముడి బంగారు దొంగిలించుకునిపోయారు. ఈ ఘటనకు సంబంధించి బాధితుని ఫిర్యాదు మేరకు సంతపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ దీక్ష పర్యవేక్షణలో సంత పేట సీఐ వై వి సోమయ్య తన సిబ్బందితో కేసు పై సమగ్ర దర్యాప్తు చేపట్టారు. సీఐ నేతృత్వంలోని పోలీస్ బృందం, సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు నిర్వహించి, నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ఆయంపహార్‌కు చెందిన మొల్ల ముస్తాకిన్ పదేళ్ల క్రితం బతుకు తెరువు నిమిత్తం నెల్లూరు సిటీకి వచ్చి కామాటివీధిలో కొంతకాలం నివాసం ఉండి ప్రస్తుతం జెండావీధిలో నివాసం ఉంటూ చిన్నబజారు లోని అతనికి తెలిసిన వారి వద్ద నుండి ముడి బంగారం తీసుకుని బంగారు ఆభరణములు తయారు చేస్తుంటాడు. గత కొంత కాలంగా నుండి చెడువ్యసనాలకు బానిసై అప్పులు చేయడంతో, వాటిని తీర్చడానికి బంగారు ఆభరణాలు తయారు చేసే అంగళ్ళలో బంగారు కలిసి ఉన్న మట్టి ని సదరు అంగడి యజమానులు సేకరించి అంగళ్ళలో పెట్టిన విషయం తెలిసినందున ఆ మట్టిని లేదా బంగారం ఏది దొరికితే దానిని దొంగిలించే ఉద్దేశ్యంతో రాత్రి సమయాలలో అంగళ్ల వద్ద తిరుగుతూ 4 రోజుల క్రితం శంకర్ దుకాణం వద్ద కు వెళ్ళి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి ఈ దొంగతనం చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సదరు ముద్దాయిని సంతపేట సిఐ వై.వి. సోమయ్య తన సిబ్బందితో కలసి ఆదివారం స్థానిక ముడిముడి బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి సుమారు రూ. 9,10,000 విలువ చేసే ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించి నిందితుడిని పట్టుకొని చోరి సొత్తు రికవరీ చేయుటలో ప్రతిభ చూపిన సంతపేట ఇన్స్పెక్టర్ వై.వి సోమయ్య, ఎస్సై జి.బాలకృష్ణ, హెచ్‌సీలు జి.సుబ్బారావు, టి.భాస్కర్, యన్.విజయ మోహన్, క్రైమ్ కానిస్టేబులళ్లు యస్.కె. అల్లాబక్షు, జి.గోపి, యం.వెంకటేశ్వర్లు తదితరులను నగర డీఎస్పీ దీక్ష అభినందించారు.

## తెలుగువారి హృదయాలలో శాశ్వత ముద్ర ఎన్‌టిఆర్ అనే మూడు అక్షరాలు

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** తెలుగువారి హృదయాలలో శాశ్వత ముద్ర ఎన్‌టిఆర్ అనే మూడు అక్షరాలు అని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని దామరమడుగు గ్రామంలో ఎన్‌టిఆర్ 30 వవర్దంతి కార్యక్రమంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అక్కడ ఏర్పాటు చేసిన పోటో గ్యాలరీని ఆమె పరిశీలించారు. పెద్దఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాపింప చేసిన మహనీయుడు అని కొనియాడారు. రాజకీయ చైతన్యం తీసుకొని వచ్చిన మహనీయుడు ఎన్‌టిఆర్ ఆని అన్నారు. ఎన్‌టిఆర్ భవిష్యత్తు భావితరాలకు సూర్తి అని కొనియాడారు. అటు సినీరంగంలో,ఇటు రాజకీయ రంగంలో తనదంటు ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మహనీయుడు అని అన్నారు. మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోవూరు లో మహనేత ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,యువనేత లోకేష్ సారద్యంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకొని వెళతామని అన్నారు. 2 రూపాయాలు కిలో బియ్యం పెట్టి పేదవాడి ఆకలి తీర్చిన మహనేత ఎన్‌టిఆర్ అని అన్నారు. అదే కోవలో నేడు అన్నా క్యాంటిన్లు పెట్టి పేద వారి ఆకలి తీర్చిన ఘనత టిడిపికే దక్కిందని ప్రశంసించారు. బుచ్చి మున్సిపాల్టీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్,బుచ్చిరెడ్డిపాళెం వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, రైతు విభాగం నాయకులు పెన్నాక అమర్‌నాద్‌రెడ్డి, బొర్రురాము, చేనేత సంఘం నాయకులు కెవి శేషయ్య, స్ధానిక నాయకులు బెజవాడ కిషోర్,బాబులరెడ్డి, రియాజ్,గోళ్ళ శేషయ్య, గౌస్‌బాషా, కరిముల్లా, చంద్రమోహన్, పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్‌టిఆర్

**-ఆమహనీయుని ఆశయసాధనే మా లక్ష్యం - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**- ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆనం - ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు**





**మర్రిపాడు, జనవరి18,ప్రభాతవార్త :** తెలుగుప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన దివంగత మహనేత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని ఎన్‌టిఆర్ కు ఘన నివాళులుర్పించారు. ఈసందర్భంగా పొంగూరు ఎస్సీ కాలనీతోపాటు మెయిన్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ అనే మూడు అక్షరాలు ఒక ప్రభంజనమని , చరిత్ర మరువని మహనేత ఎన్‌టిఆర్ అని అన్నారు. ఎన్‌టిఆర్ అంటే ఒక వ్యక్తికాదు ఒక గొప్ప శక్తి , ఒక రాజకీయసం చలనం, రాజకీయాలను అధికారం కోసం కాకుండా ప్రజాసేవ కోసం అనే భావనను దేశానికి పరిచయం చేసిన మహనేత ఎన్‌టిఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన నాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. 9నెలల్లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేదవాడికడు పు నింపడమే నిజమైన రాజకీయమని నిరూపిస్తూ రెండు రూపాయల కు కిలో బియ్యం వంటి చారిత్రాత్మకపథకాలను ప్రవేశపెట్టిన మహనేత ఎన్‌టిఆర్ అని గుర్తుచేశారు. భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రతి తెలుగువాడి గుండె చప్పుడులో ఎన్‌టిఆర్ జీవిస్తున్నారన్నారు.చెన్నై ప్రజల దాహార్తిని తీర్చేందుకు కండలూరు జలాశయం నుంచి తెలుగుగంగ కాలువను ప్రారంభించిన అపరభగీరధుడు ఎన్‌టిఆర్ అని , సోమశిల, కండలేరు వంటి నెల్లూరుజిల్లా వరప్రసాదాలకు ఆధ్యుడు ఎన్‌టిఆర్ అన్నారు. ఎన్‌టిఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ధృడసంకల్పంతో ముందుకు తీసుకెళుతున్నారని ఎన్‌టిఆర్ స్ఫూర్తితో సోమశిల హైలెవల్‌కెనాల్‌నఉ పూర్తిచేసి సోమశిల జలాలను మర్రిపాడు మండలం పొంగూరు రిజర్వాయర్ వరకు తీసుకురఆవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నారా లోకేష్ యువగళం స్ఫూర్తితో ఎన్‌టిఆర్ చూపి బాటలో పయనించాలన్నారు.తొలుత పొంగూరు గ్రామంలో ఉపాదిహామీ నిధులు 10లక్షల రూపాయలతో నిర్మించనునన క్యాటిల్ హాస్టల్‌సముదాయానికి మంత్రి ఆనం భూమిపూజ చేశారు. 25లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసిరోడ్లను ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి మౌళిక వసతులుఎతంగానో దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టగొడుగులు విక్రయిస్తున్న వ్యవసాయ విద్యార్థులు



**ఉదయగిరి, జనవరి 18, ప్రభాతవార్త** ఉదయగిరిలోని మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల విద్యార్థులు తమ ప్రయోగాత్మక విద్యలో భాగంగా పండించిన పుట్టగొడుగులను ఆదివారం కళాశాల ప్రాంగణం ఎదుట విక్రయించారు. విద్యార్థులతో మాట్లాడగా తమ వ్యవసాయ కళాశాలలో తాము పండించిన ఓస్టర్ మష్రూమ్ అని ఇవి పూర్తిగా సేంద్రియ పదార్థాలు ఉపయోగించి వీటిని పండించడం జరిగిందని, ఈ పుట్ట గొడుగులు పోషక విలువలు ఎక్కువగా కలిగి ఉంటాయని అన్నారు. తాము వ్యవసాయ కళాశాలలో పాథాలజీ మాడ్యూల్ నాలుగవ సంవత్సరం బ్యాచ్ అని తెలిపారు. మారుమూల ప్రాంతం కాబట్టి ఇక్కడి ప్రజలకు వాటిపై సరియైన అవగాహన లేకపోవడంతో విద్యార్థులు కొన్ని గంటల పాటు కష్టపడాల్సి వచ్చింది. ఈ ప్రాంతంలో ఏడాదికి ఒక్క సారి మాత్రమే అడవుల్లో లేచే పుట్టగొడుగుల గురించి మాత్రమే తెలుసు కాబట్టి అవగాహన కలిగిన వారు మాత్రం విద్యార్థులు వంశీ, శ్రావణ్, ప్రేమ్ కుమార్‌లను ప్రోత్సహిస్తూ కొనుగోలు చేశారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా మంత్రి నారాయణ



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త -వైద్యం** తై అమావాస్య సందర్భంగా రామ్ నగర్ లోని శ్రీ వైద్య వీరాఘవ స్వామి గుడిని .ప్రత్యేక పూజలు నిర్వహించారు .మంత్రి నారాయణకు రూరల్ టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్,మాజీ మేయర్ భానుశ్రీ ఘన స్వాగతం పలికారు .నెల్లూరు నగరం రామ్ నగర్ లోని వేమాల శెట్టి బావి వైద్య వీర రాఘవ స్వామి ఆలయానికి 400 వందల సంవత్సరాల చరిత్ర ఉంది.ఇక్కడ స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోరికలు తిరడంతో పాటు ప్రజలకు అనారోగ్యాలు కూడా నయం అవుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం..ఆలయ సాంప్రదాయాలు ప్రకారం మంత్రి నారాయణ ఆలయ ప్రాంగణంలోని శివలింగం పై ఉప్పు,మిరియాలు వేసి పూజలు చేసి పక్కనే ఉన్న బావిలో బెల్లం వేసి మొక్కులు తీర్చుకున్నారు .మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశారు,భవిష్యత్తు లో ఆలయ అభివృద్ధికి నా సహకారం అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సత్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి ,సిటీ టీడీపీ నేతలు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత పై అవగాహన



**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త** గూడూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్ ప్రాంతంలో ఆదివారం విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరం ఉందని, వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై చట్ట ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. అలాగే, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాససత్రం బీచ్‌లో ఒకరు మృతి

**- మరొకరు గల్లంతు - గాలింపు చర్యలు ముమ్మరం**



**కోట, జనవరి 18 ప్రభాతవార్త** కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని శ్రీనివాససత్రం వద్ద బీచ్‌లో ఆదివారం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పవన్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. గూడూరు రూరల్ మండలం మంగళపురికి చెందిన మున్నా, గూడూరుకు చెందిన మరో ముగ్గురు కలిసి శ్రీనివాససత్రం వద్ద సముద్ర స్నానానికి వచ్చారు. వీరిలో మున్నా అలల తాకిడికి మృతిచెందగా, వినయ్ ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్ఐ పవన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 20న కన్యకాపరమేశ్వరి అమ్మవారి అగ్ని ప్రవేశ మహోత్సవం



**నెల్లూరు, జనవరి18 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో 20న అమ్మవారి అగ్ని ప్రవేశ కార్యక్రమాన్ని కన్నుల పండుగలా నిర్వహించనున్నామని ఆలయ కార్యనిర్వహణ అధ్యక్షులు శేగు షణ్ముఖరావు తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారి అగ్ని ప్రవేశ మహోత్సవాన్ని వేడుకగా జరిపేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంగళవారం ఉదయం 108మంది భక్తులు నదీ జలాలను ఊరేగింపుగా తీసుకువచ్చి గంగా దేవీ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, అలాగే నదీస్నానం, కలశ తీర్థ గ్రహణం, గణపతి పూజ, లక్ష్మీగణపతిహోమం, శ్రీ లలితా సహస్రనామం, రుద్రహోమాలు, నిర్వహించనున్నామని, సాయంత్రం కన్యపూజతో పాటూ నిప్పుల గుండంను వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ అగ్ని గుండంలో ప్రవేశంచే భక్తులు ముందుగా వారి వారి పేర్లను దేవస్థానంలో నమెదు చేసుకోవాలని , అలాగే నిప్పుల గుండం తొక్కు భక్తులు ఉదయం నుండి ఉపవాస దీక్షలు చేపట్టి నియమాలు పాటించాలన్నారు. పెన్నా తీరం నుండి నదీ జలాలు తీసుకువచ్చే భక్తులకు లక్ష్మీకుబేర వెండి యంత్రం ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. మంగళవారం జరిగే ఈ అగ్నిప్రవేశ మహోత్సవంలో ఆర్యవైశ్య ప్రముఖులు అందరూ పాల్గొని జయప్రదం చేయ్యాలని ఆయన కోరారు. అనంతరం సంబందించిన గోడ ప్రత్తులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి నిచ్చెన మెట్ల చిరంజీవి, గౌరవ సలహాదారులు ఎంపీ ఆంజనేయులు, కమిటీ సభ్యులు పాబోలు వెంకట సత్యనారాయణ, దర్శి వెంకటజయప్రకాష్, ఆలయ ప్రదాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో చెత్తతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

**..పండుగ వేళ చెత్త దుర్గంధంతో ప్రజల ఇక్కట్లు**





**రాపూరు, జనవరి 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో పండుగ వెళ పంచాయితీలోని ప్రజలు పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్తతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పండుగను ఉత్సాహంగా జరుపుకుందామని ఎక్కడెక్కడి నుండో సోంత గ్రామానికి చెరుకున్న వారు ఇక్కడ పెద్ద ఎత్తున పేరుకొని పోయి వున్న చెత్త నుండి వస్తున్న దుర్గంధంతో ముక్కులు మూసుకోని అనేక ఇబ్బందులకు గురైతున్నారు. పండుగ సందర్బంగా పెద్ద ఎత్తున భక్తులు పట్టణంలోని ఆలయాలకు వస్తున్నప్పటికి కనీసం ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లడం వంటి పనులు చేయకపోవడం పట్ల ప్రజలు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ అంధ్రప్రదేశ్ ను ముందు మండల కేంద్రమైన రాపూరులో అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయితీ ఉన్నతాధికారులు స్పందించి రాపూరులో పెద్ద ఎత్తున పేరుకోని పోయిన చెత్తను తోలగించాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా చేజర్లలో ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలు



**చేజర్ల జనవరి 18 ప్రభాతవార్త** చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీనాయకులు మాట్లాడుతు పేద వారికికిలో రెండు రూపాయాలు బియ్యం పథకం అమలు చేశారని తెలియజేశారు. మహిళలకు ఆస్తిలో హ క్కులను కల్పించారని తెలిపారు.పేదవారికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మ ణీయంగా నిలిచారని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపాలన పేద వర్గానికి చేరుతున్నాయన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నారని తెలియజేశారు. కొట్టాలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆద్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, టిడిపి మండ లాద్యక్షులు షేక్ సిరాజుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతులు నాయుడు,సొసైటీ అధ్యక్షులు బూదల్ల వీరరాఘవరెడ్డి, రావి లక్ష్మీనర్సా రెడ్డి, మోదేపల్లి పెం చలనాయుడు, గోనుగుంట రాంబాబు, ఉడతా పెద్ద హజరత్తయ్య, చీర్ల వెంకటేశ్వర్లు, ఏబిసి బాబు,కొమ్మి సుబ్బరాయుడు, దేవతి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టిఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**సంగం జనవరి 18 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ ,అరవపాళెం టిడిపి నాయకులు ఎన్టీఆర్‌వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపినాయకులు పర్వతాల వెంకటరత్నం, సంగం మండలం తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, మండల బిసిసెల్ అధ్యక్షులు కందుకూరు నాగరాజ్, మండల ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు కిషోర్ ,స్కూల్ చైర్మన్ సయ్యద్ సన్నావుల్లా సీనియర్ నాయకుడు అత్తిపాటి కృష్ణయ్య, మండల కల్చర్‌సెల్ కమ్యూనిటీ కార్యదర్శి నెల్లూరు చిన్నా ,గ్రామ ఎస్‌సిసెల్ అధ్యక్షులు శీనయ్య, గ్రామ నాయకుడు ఎస్‌కె జబ్బార్, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరయ్య, గ్రామ కోశాధికారి ఎస్‌కె నాగూరు, గ్రామ మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె షఫీ తాండ్ర వెంకయ్య,గండవరపు వెంకటరమణయ్య, పాకం రమేష్,గోపి, సాయి పాల్గొన్నారు.ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు చిరస్మరణీయుడు ఎన్టిఆర్ అని కొనియాడారు.

## పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా పాలన అందించిన ఎన్టిఆర్



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా పరిపాలనను అందించిన మహానేత టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక 31వ వార్డు వైకుంటపురంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఎన్‌టిఆర్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ పట్టణ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మెన్ కండ్లగుంట మదుబాబునాయుడు, టిడిపి వార్డు నాయకులు,కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

## సైదాపురంలో స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**సైదాపురం, జనవరి 18, ప్రభాతవార్త** టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో సైదాపురం బస్టాండ్ ప్రాంతంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టిఆర్ 30 వ వర్ధంతి వేడుకలు



**సంగం జనవరి 18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో తెలుగుదేశం నాయకులు ఎన్‌టిఆర్ 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీని వాస్ యాదవ్, నాయకులు ,కర్నాటి రవీంద్రరెడ్డి. కోటు రమణారెడ్డి మా ట్లా డు తు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాను సారం ఎన్‌టిఆర్ 30 వ వర్ధంతి వేడు కలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దివంగతనేత నందమూరి తారకరామారావు చిరస్మరణీయుడు అని కొనియాడారు. సంక్షేమం అనే పధానికి నిర్వహించనం చెప్పిన మహోన్నత మైన వ్యక్తి అని వారు కొనియాడారు. ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకొని వచ్చిన మహనీయుడు అని అన్నారు. మహిళలకు ఆస్తి హక్కులో సమాన వాటా కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. 2 రూపాయాలకు కిలో బియ్యం,పక్కాగృహ నిర్మాణాలు, పెన్షన్ పంపిణి ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టి భారతదేశంలో ఆంధ్రరాష్ట్రానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తీసుకొని వచ్చారని ప్రశంసించారు.ఈ సందర్భంగా పేద ప్రజలకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో , సంగం నాయకులు శ్రీనివాస్ చౌదరి, శ్రీహరినాయుడు , గునుపూటి గిరి ఉడహౌస్‌పేట నాయకులు శ్రీనివాసులు,తలుపూరుపాడు నాయకులు బాబు, జెండాదిబ్బ నాయకులు వెంకటరత్నం, వేణుబాలు, నెల్లూరు పెంచలయ్య ,తాళ్లూరు కిషోర్, షేక్ .ఫయాజ్, సయ్యద్ సనవుల్లా, సూరాయపాళెం పవన్ , మర్రిపాడు నాయకులు భీమేశ్వర్‌రెడ్డి ,దువ్వూరు నాయకులు పి కోటయ్య, తలుపూరుపాడునాయకులు ఖాదర్‌భాషా, మండలంలో పలువురు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** పేదల పెన్నిది, యుగపురుషుడు, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక టిడిపి వ్యవస్థాకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా రూరల్ మండలం తుమ్మలపెంట సెంటర్‌లో ఆదివారం మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేవపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇటువంటి సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెకటర్‌పాలడుగు రాంగారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంక్రటావు, టిడిపి నాయకులు పెనుబాపల వెంకటేశ్వర్లు, సోమయ్యగారు రమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** ఏపి ముస్లిం స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం పట్టణంలోని ఎంహెచ్‌బి షాదీమంజిల్‌లో ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆసంఘం అధ్యక్షులు షేక్,హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏపి ముస్లిం స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఇస్మాయిల్‌ఖాద్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాకీర్‌హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి మహ మ్మద్ యాకూబ్, అధికార ప్రతినిధి షేక్, అమీర్‌బాష, రాష్ట్ర వ్యాప్త ముస్లిం స్వర్ణకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల భవిష్యత్తుపై కార్యాచరణ గురించి చర్చలు జరిపి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

## నలంద పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** కావలి గాయత్రి నగర్‌లో నలంద పాఠశాల మెయిన్‌బ్రాంచ్‌లో నలంద పాఠశాలలో చదువుకొన్న పూర్వ విద్యార్థులందరూ 35సంవత్సరాల తరువాత అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలు, గురువుల పట్ల కృతజ్ఞత భావాలు, ఒక వేదిపై కనిపించాయి. ఈ కార్యక్రమంలో వివిద రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యాభ్యాసంచేసిన గురువులందరిని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కరస్పాండెంట్ ఎండి.మజహోర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తమ విద్యాలయాన్ని మరవకుండా వచ్చి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసిమెలసి ఆనందంగా గడిపారు. పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## బృందావనం కాలనీలో రథసప్తమి వేడుకలు



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వెలసియున్న కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థా నంలో 25న ఆదివారం రథసప్తమి మహోత్సవ కార్యక్రమం ఘనం గా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీరా మ్ మాల్యాద్రి తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు సూర్యప్రభవాహనం, చిన్నశేషవాహనం, గరుడ వా హనం, హనుమంతువాహనం,చక్రస్నానం, కల్పవృ,సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలతో పాటు స్వామి వార్లను ఊరేగించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బచ్చు వీరాస్వామి, బచ్చు ఏడుకొండలు, జలదంకి వెంకటేశ్వర్లు, ఐవి.సుబ్బారావు, జలదంకి స్వాముల పాల్గొన్నారు.

## సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందించిన ఎన్‌టిఆర్



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన ప్రజా నాయకులు, టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టిడిపి జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు బొట్లగుంట్ల శ్రీహరినాయుడు ఎన్‌టిఆర్ అభిమానులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలు గు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు నిరంతరం పోరాటం చేసిన మహానాయకుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. పేదలకు రెండురుపాయలకే కిలో బియ్యం తదితర సంక్షేమ పథకాల ద్వారా చరిత్ర గతినే మార్చిన యుగ పురుషులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

## బసవరామతారకం మెమోరియల్ క్రికెట్ విజేత 'కుశాల్ సాయి సిసి'



**ఇందుకూరుపేట, జనవరి 18, ప్రభాతవార్త** మండలంలోని పల్లెపాడు డైట్ కళాశాల మైదానంలో ఉత్కంఠభరితంగా జరిగిన నందమూరి బసవరామతారకం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో కుశాల్ సాయి సిసి జట్టు విజేతగా నిలిచింది. నందమూరి బసవరామతారకం మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు జానా గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్ని ఫైనల్ మ్యాచ్ ఆదివారం అత్యంత ఆసక్తికరంగా సాగింది.

ఏకపక్షంగా సాగిన ఫైనల్ పోరుః ఫైనల్ మ్యాచ్‌లో కుశాల్ సాయి సీసీ, యునైటెడ్ ఫ్రెండ్స్ సీసీ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ టాచ్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన కుశాల్ సాయి సిసి జట్టు 25 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యునైటెడ్ ఫ్రెండ్స్ సిసి జట్టు కేవలం 20 ఓవర్లలోనే 100 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో కుశాల్ సాయి సిసి జట్టు ఘన విజయాన్ని నమోదు చేసి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇందుకూరుపేట కో– ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ గండవరపు అమర్నాథ్‌రెడ్డి, రంగనాయకులపేట దేవస్థానం మాజీ చైర్మన్ మంచికంటి సుధాకర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు దోహదపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జానా నాగరాజు, మునగాల రంగారావు, కోవూరు మధు, చిల్లకూరు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు యువత బీజేపీలో చేరిక



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 18 ,ప్రభాతవార్త** జిల్లాలోని విడవలూరు మండలం రామతీర్థంలో తటస్థంగా ఉన్న పలువురు యువకులు ఆదివారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఫణిరాజు వంశీధర్‌రెడ్డితో కలిసి బీజేపీలో చేరుతున్న యువకులకు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో నూతనంగా చేరిన యువకులంతా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. విడవలూరు మండలంలోని కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విడవలూరు మండల బీజేపీ ఉపాధ్యక్షుడు సూరాబత్తిన మురళీధర్, నేరెళ్ల పవన్ కుమార్, అతిరాల అన్వేష్ గౌడ్, ఎర్రగళ్ళ శ్రీనాథ్ గౌడ్, పూడి శివకుమార్ గౌడ్, దాసరి సుబ్బయ్య, వాకాటి చైతన్య, వాకాటి మహేష్, యాకోబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి కీర్తిని వెలుగెత్తి చాటిన ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### - మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు నేడు 30వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని స్థానిక ఏడవ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి నేడు డివిజన్లోని వారి కార్యాలయం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని దేశానికి చాటిన ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కిన్నెర సాగర్, కిన్నెర కార్తిక్, వై. బుజ్జయ్య నాయుడు, డి.చలపతిరావు, చమ్మండి రాము, ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పి.సుబ్బయ్య, ధనుంజయ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాలి



**వింజమూరు, జనవరి 18, ప్రభాతవార్త** ఉపాధ్యాయులు మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యార్థులలో నైపుణ్యత పెంపొందించడం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ వనిపెంట హైమావతి ఎంఈఓ పోలుబోయిన రమేష్ మధుసూదన్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబం సమాజం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మూల కారణం విద్య అభివృద్ధి చందడమేనని వారు తెలిపారు. ప్రస్తుతం మారుతున్న సమాజంలో తల్లిదండ్రుల లేదా సమాజం యొక్క అంచనాలతో మార్పులు వస్తున్నాయని ఆ మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలో కూడా మార్పులు రావాల్సి ఉందన్నారు. వీటన్నింటికి మూల కారణమైన వారు ప్రభుత్వం ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యత శక్తిని పెంపొందించేందుకు ఎలాంటి మార్పులు చేయాలి ఏ విధమైనటువంటి పద్ధతులను అవలంభించాలి అనే ఆలోచనను చేయాల్సి ఉందన్నారు. గతంలో గురువు చెప్పేది విద్యార్థి వినేవాడు దానిని అనుసరించి నేర్చుకునే వాడని కానీ కార్యక్రమంగా మార్పులు వస్తూ బై పోలార్ ఎడ్యుకేషన్ సిస్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఉపాధ్యాయుడు చెబుతూ ఉంటే విద్యార్థి వింటూ ఆలోచించే పద్ధతిలోకి వచ్చారన్నారు. ప్రస్తుతం ట్రై ఫోల్టర్ ఎడ్యుకేషన్ సిస్టం అమల్లో ఉందని దీని ద్వారా విద్యార్థి, ఉపాధ్యాయుడు చెప్పే పాఠ్యాంశాలను వినడం, వాటిని అర్థం చేసుకొని ప్రశ్నించడం అనేటువంటి పద్ధతుల్లోకి వస్తున్నారన్నారు. కావున విద్యార్థుల యొక్క మానసిక పరిస్థితులకు అనుగుణంగా విద్యా వ్యవస్థ మార్పులు రావాల్సిన ఉందన్నారు. అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ పిల్లలకు మానసికంగా మార్పులు తెచ్చే విధంగా విద్యా విధానంలో మార్పులు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ విద్యావిధానం జరుగుతున్నందున విద్యార్థులకు అందుకు అవసరమైన పరికరాలను సమకూరుస్తూ ఆ వాతావరణానికి అనుగుణంగా బోధన జరిగే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యంగా పేద కుటుంబాల నుండి విద్యార్థులు వస్తారని వారి యొక్క మానసిక పరిస్థితులకు అనుగుణంగా బోధన చేయాల్సి ఉందన్నారు. వారిలోనే నైపుణ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని అందుకు అవసరమైన పరికరాలను ఎలా సమకూర్చుకోవాలి విద్య యొక్క ప్రాముఖ్యత ఏంటి అనే విషయాలను వారికి అవగాహనమయ్యే విధంగా తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం నూతన విధానానికి శ్రీకారం చుట్టినట్లు అన్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా విలువలను పెంచే విధంగా అందరం కృషి చేయాలని తెలిపారు. వనిపెంట హైమావతి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులను రెండు విభాగాలుగా విభజించి 1, 2 ఒక విభాగం మూడు నాలుగు ఐదు మరొక విభాగంగా చేసి వారిలో ఉన్నటువంటి మానసిక నైపుణ్యతను గుర్తించి వారిలో సృజనాత్మకతను వెలుగు తీసే విధంగా ఉపాధ్యాయులు అందరూ కృషి చేస్తారని తెలిపారు. విద్యార్థులో గుణాత్మక విలువలను పెంపొందించే దిశగా విద్యాబోధన జరిగినట్లయితే ఆ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. పలువురు ఉపాధ్యాయులు తమ తమ భావాలను ఆలోచనలను చేయాల్సినటువంటి మార్పులను సూచనలను ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపీపీ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, శ్రీ వివేకానంద కళాశాల కరస్పాండెంట్ మద్దూరు గోపాల్‌రెడ్డి, మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## సర్వేపల్లి లో కూటమి నేతలు కొత్త దోపిడీకి శ్రీకారం



**వెంకటాచలం జనవరి 18 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో కల్తీ డీజిల్ తయారుచేసి టాంకర్ నింపి తమ వద్ద కొనుగోలు చేయాలంటూ బెదిరింపులకు దిగటం దుర్మార్గమని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కసుమూరు శ్రీరాంపురం గ్రామాల్లో కా కాని పర్యటించారు. అనంతరం కాకాని మాట్లాడుతూ సర్వేపల్లి సహజ వనరులను దోచుకోవడం ప్రశ్నించిన వారిపై దాడి చేసి అక్రమ కేసులు బనాయించడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. దేవాలయ ఆస్తులు రైల్వే ఆస్తులు, ప్రజల ఆస్తులకు కూడా భద్రత కరువైందన్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే సొంత ఆస్తులు కూడా దోపిడికి గురి అయ్యే ప్రమా దం ఉందన్నారు. కల్తీ మద్యం తరహాలో కల్తీ డీజిల్ వ్యాపారం కోట్ల రూపాయలు అవినీతికి పాల్ప డుతు న్నారు అన్నారు. సర్వేపల్లి లో వెన్నడు లేనివిధంగా అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. సర్వేపల్లి లో ఇరిగేషన్ పేరిట, పనులు చేయకుండానే నగదు డ్రా చేసుకోవడం దుర్మార్గమన్నారు. గ్రావెల్, ఇసుక, బూడిద, యదేచిగా దోపిడీకి పాల్పడుతున్నారు. కస్పూర్ గ్రామ సర్పంచ్ కడివెట్టి శివ తండ్రి సిద్ద య్యా, నెల్లూరు రవణమ్మ,అనారోగ్యానికి గురి కావడంతో, పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎం వెంకట శేషయ్య, సర్పంచ్ శివ, నరసయ్య, మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పిలుపు ఒక ప్రభంజనం : నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త –వైద్యం** తెలుగువారికి సరికొత్త పాలను అందించిన మహనీయులు ఎన్టీఆర్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. సామాన్యులకు సంక్షేమ పాలన అందించిన యుగపురుషులు అని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా సతీమణి సంధ్యా తో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి కోటంరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. నాయకుడు జనంలోనే పుట్టి.. వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడు అనడానికి ఎన్టీఆర్ ఉదాహరణ అని అన్నారు. తెలుగువారు ఒక్కటై 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. తనను విమర్శిస్తున్న ప్రత్యర్థులకు సరికొత్త పాలన, సంక్షేమ పథకాలతో సమాధానం చెప్పారని అన్నారు. ఎన్టీ రామారావు ఆశయ సాధన కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని వెల్లడించారు. తండ్రి ఆలోచనలకు తగ్గట్టుగా నందమూరి బాలకృష్ణ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న ప్రతి ఒక్కరూ గొప్ప నాయకుడి నాయకత్వంలో పనిచేస్తున్నామని గర్వంగా ఫీల్ అవ్వాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి సతీమణి సంధ్య ఉన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతిన రోగులకు రొట్టేల పంపిణీ



**రాపూరు,జనవరి18ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నటసార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి స్వర్గియ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్బంగా ఆదివారం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు తెలుగుదేశం పార్టీ నాయకులు రొట్టేలు పంపిణీ చేశారు.వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాగంగా పార్టీ నేతలు జోహార్ ఏన్టీఆర్ అంటూ నినాదాలు చేసుకుంటూ ఆసుపత్రి వద్దకు చేరుకోని ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రోట్టేలు పంపిణీ చేశారు. నాయకులు రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు ఏదోటి కోటి నాయుడు, ఖాజామోహిద్దీన్, నరేష్ నాయుడు, ప్రకాష్ నాయుడు, కోండ్లపూడి రాఘవ రెడ్డి, మహేశ్, బత్తిన శ్రీహరి రెడ్డి, మాధవ రెడ్డి, రసూల్, పెద్ద ఎత్తున వివిద గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వున్నారు.

## చెన్ను మోమోరియల్ క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు



**బోజ్జనపల్లి(రాపూరు),జనవరి18ప్రభాతవార్త** మండలంలోని బోజ్జనపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్బంగా నిర్వహించిన చెన్ను బాలకృష్ణా రెడ్డి, మోమోరియల్ క్రికెట్ పోటీలలో గెలుపోందిన విజేతలకు ఆదివారం బహుమతులు పంపిణీ చేశారు. క్రికెట్ పోటీల నిర్వాహకుడు మూరంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ బహుమతులను అకలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి విజేతలకు అందజేశారు. ఈ పోటీలలో విన్నర్స్‌గా గెలుపోందిన రాపూరు బిగ్ బాస్ టీంకు ప్రధమ బహుమతి రూ. 15 వేలు, రన్నర్స్‌గా విజయం సాధించిన బోజ్జనపల్లి టీం కు ద్వితియ బహుమతి రూ. 10వేలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు పుట్టంరెడ్డి క్రిష్ణా రెడ్డి, క్రికెట్ టీంల జట్టు సభ్యులు పాల్గోన్నారు.

## తూమాయి ఆర్‌ఆర్ సెంటర్‌లో ఆగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం



**తూమాయి(రాపూరు),జనవరి18ప్రభాతవార్త** మండలంలోని తూమాయి గ్రామానికి చెందిన ఆర్‌ఆర్ సెంటర్‌లో ఆదివారం మద్యాహ్నం జరిగిన ఆగ్ని ప్రమాదంలో గ్రామ అరుంధతీయవాడకు చెందిన తూమాటి అశోక్, శీరీషాలకు చెందిన పూరి గుడిసె దగ్ధమైం ది.ప్రమదావశాత్తూ జరిగిన ఈ ఆగ్ని ప్రమాదంలో వారి గుడిసెలో వున్న రూ. 20 వేల నగదు, బియ్యం, దుస్తులు, సామాగ్రీ పూర్తిగా దగ్ధమైనాయి. ప్రమాదం తెలుసుకున్న సమీపంలోని గ్రామస్తులు మంటలపై నీరు చల్లి మంటలను ఆర్పివేశారు. అయితే వారి నివాసంలోని సర్వం ఆగ్నికి ఆహుతి కావడంతో నిరుపేదలైన ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిరుపేదలైన వీరిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎస్.ఎన్.పి. టీ 10 క్రికెట్ పోటీ విజేతలుగా శానాయపాళెం జట్టు



**శానాయపాళెం(రాపూరు),జనవరి18ప్రభాతవార్త** మండలంలోని కండలేరు డ్యాంలో సంక్రాంతి పండుగ సందర్బంగా నిర్వహించిన ఎస్ఎస్‌పి. టీ 10 క్రికెట్ పోటీలలో విజేతలుగా శానాయపాళెం టీం విన్నర్స్‌గా నిలిచి ప్రధమ బహుమతి గెలుచుకోంది. శానాయపాళెంకు చెందిన తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలలో మండలంలోని పలు జట్లు పాల్గోనగా ఇందులో శానాయపాళెం హోం టీం జట్టు విన్నర్స్‌గా నిలిచింది. రన్నర్స్‌గా అంకుపల్లి టీం వారు నిలిచి రెండవ బహుమతి సాధించారు. ఈ మేరకు విజేతలకు ఆదివారం కండలేరుడ్యాంలో క్రికెట్ గ్రౌండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మొదటి బహుమతి రూ. 20 వేలు, రెండవ బహుమతి రూ. 10 వేల రూపాయిలను ప్రసాద్ నాయుడు ఆందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సహకారంతో ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ టీడిపి ఆధ్యక్షుడు ఏదోటి కోటి నాయుడు, నాయకులు ఖాజా మోహిద్దీన్, నరేష్ నాయుడు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు వున్నారు.

## బిజెపిలో చేరిన రామతీర్థం యువకులు



**విడవలూరు, జనవరి 18 ప్రభాతవార్త:** మండలం రామతీర్థం గ్రామానికి చెందిన యువకులు ఆదివారం నెల్లూరు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సేపారెడ్డి వంశీధర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరిని జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, పని రాజులు యువకులకు బిజెపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు చేరిన యువకులకు పార్టీ బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు. విడవలూరు మండలం కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా బిజెపి పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడవరం మండల బిజెపి ఉపాధ్యక్షులు సోరా బత్తిన మురళీధర్, అత్తిరాల గిరీష్ గౌడ్, అన్వేష్ గౌడ్, నేరెళ్ల పవన్ కుమార్, ఎర్రగడ్డ శ్రీనాథ్, పూడి శివ కుమార్, దాసరి సుబ్బయ్య, వాకాటి చైతన్య ,మహేష్, యాకోబు, రాజేష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండూరమ్మ దేవస్థానంలో హిందూ సమ్మేళనం



**విడవలూరు,జనవరి 18 ప్రభాతవార్త:** మండలంలో వావిళ్ళ గ్రామంలో వెలసియున్న శ్రీ కొండూరమ్మ దేవాలయంలో హిందూ సమ్మేళన కార్యక్రమం హిందూ నిర్వాహకులు నిర్వహించారు. లలిత భారత్వజ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ రామాయణం మహేష్ స్వామి, విభాగ సదభవన ప్రముఖ్ సావర్కర్, నెల్లూరు జయ భారతి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెన్నెల, వెంకట రమణారెడ్డి, కడిమి పనికిషోర్ ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులచే కళనృత్యలు ప్రదర్శించడంతో గ్రామ ప్రజలు, భక్తులు తిలకించారు. రామాయణం మహేష్ స్వామి మాట్లాడుతూ కుటుంబ సమేతంగా హిందూ సమ్మేళనం కు రావడం ఎంతో సంతోషకరమన్నారు. అంతకుముందు వావిళ్ళ గ్రామంలో హిందూ సమ్మేళనం వీధి వీధినా తిరుగుతూ మొక్కలు నాటారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం నిర్వహకులు పాల్గొన్నారు.

## మండస్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన మనుబోలు జట్టు



**మనుబోలు జనవరి 18 ప్రభాతవార్త** మనుబోలు మండల స్థాయి సంక్రాంతి క్రికెట్ పోటీలు గత వారం రోజులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మైదానంలో నిర్వహించారు.ఈక్రమంలో ఆదివారం జరి గిన చివరి మ్యాచ్‌లో అక్కంపేట జట్టుపై మనుబోలు జట్టు 34 పరు గుల తేడాతో ఘన విజయం సాధించింది,మొదటి బహుమతిని బొమ్మిరెడ్డి పార్థీశ్వర్‌రెడ్డి,రెండో వ బహుమతిని మోపూరు ధనుంజయరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్పూర్తిని ప్రతి క్రీడాకారులు చాటాలని కోరారు. విజేతలకు తన అభినందనలు తెలిపారు. అదే విధంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఆర్గనైజర్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ప్రతిభను వెలికి తీస్తాయని అన్నారు .మండల వ్యాప్తంగా ఈ పోటీల్లో పాల్గోన్న క్రీడకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. దీంతోపాటు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్,మ్యాన్‌ఆఫ్‌ది సీరియస్ బెస్ట్ బ్యాట్స్‌మెన్ తదితర బహుమతులు అందజేశారు. ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, బాబుమోహన్దాస్, తదితరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో శివుడు రాజాగౌడ్,దాసరి బాస్కర్‌గౌడ్, ప్రసాద్,జితేంద్ర, చైతన్య క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.

## తెలుగుజాతి ముద్దు బిడ్డ ఎన్‌టిఆర్



**కలువాయి జనవరి 18 ప్రభాతవార్త** తెలుగుజాతి ఉన్నంత కాలం గుర్తించుకోదగ్గ మహనీయుడు నందమూరి తారకరామారావు అని టిడిపి పార్టీ టౌన్‌అధ్యక్షులు నూటేటి నరసింహులు ప్రశంసించారు. ఆదివారం ఎన్‌టిఆర్ 30 వర్ధంతి పురస్కరించుకొని కలువాయిలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి, హరిబాబునాయుడు,చంద్రమౌళి నాయు డు,డాక్టర్ రాజేష్, బాలయ్య,గిరిబాబు,తదితరులు పాల్గోన్నారు.

## హాస్పటల్‌లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ డాక్టర్లకు,సిబ్బందికి, బోజనాలు



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి పురస్కరించుకొని టిడిపి సీనియర్‌నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి నేతృత్వంలో హాస్పటల్‌లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్లకు,సిబ్బందికి,శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేకంగా బోజనాలు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో కనిగిరి రిజర్వాయర్ నీటి సంఘం అధ్యక్షులు బత్తల హ రికృష్ణ విజంం రామానాయుడు, దొడ్ల కోదండరా మిరెడ్డి , దుగ్గిశెట్టి హరినాద్, కిషోర్, క్లస్టర్ ఇంచార్జి ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, మైనార్టీనాయకులు సుభానీ,దశరద్, అక్తర్, చెంబేటి ప్రసాద్,మురళీ, మాల్యాద్రి పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**- సర్వేపల్లి ఐటిడిపి నాయకులు తిరుమలశెట్టి సతీష్ నాయుడు**



**ముత్తుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని సర్వేపల్లి ఐటిడిపి నాయకులు తిరుమలశెట్టి సతీష్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ముత్తుకూరులోని ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకల్లో బ్రహ్మదేవం టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మకు ప్రతిక నందమూరి తారక రామారావు అని కొనియాడారు. తెలుగు జాతి ఖ్యాతిని నలు దిశల వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకు న్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టి డిపి ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, మాజీ ఎంపీపీ దీనయ్య, మైనార్టీ నాయకులు ఆలిముత్తు, నాటారి నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్‌టి రామారావు



**ముత్తుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్‌టి రామారావు అని టిడిపి మండలాధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, పట్టణ అధ్యక్షులు బులిగర్ల శ్రీనివాసులు, అక్కయ్య గారి ఏడుకొండలు, మాజీ ఉప సర్పంచ్ సుంకర సీనయ్య, తిరుమల శెట్టి సతీష్ నాయుడు, మాజీ ఎంపీపీ దీనయ్య, ఆలీముత్తు, గుంజి శ్రీనివాసులు, బాల కుమార్, తిన్నెలపూడి సిద్దయ్య, పేర్నేటి రామ్మోహన్ రెడ్డి, స్వచ్ఛభారత్ డైరెక్టర్ కల్పనా రెడ్డి, గోనెల సిద్దయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసిన నాయకులు



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని 7వవార్డు ఖాజానగర్‌లో నిర్వ హించిన టువంటి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉజ్వల యోజన పథకం ద్వారా సుమారు 40 మంది లబ్దిదారులకు ఉచిత గ్యాస్ కనక్షన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మహిళలు కట్టెల పొయ్యిపై ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రధానమంత్రి ఈపథకం ప్రవేశపెట్టారని అన్నారు. ఏడవ వార్డు ఇంచార్జి నాయకులందరు కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి,వారికి ఉచిత గ్యాస్ కనక్షన్ లేని నిరుపేద కుటుంబాలకు గ్యాస్ కనక్షన్ ఇప్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఏడోవ వార్డు నాయకులను ఆమె అభినందించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీని మరింత అభివృద్ది చేస్తామన్నారు. వైస్ ఛైర్‌పర్సన్ యరటపల్లి శివకుమా ర్‌రెడ్డి,వైస్ ఛైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, క్లస్టర్ ఇంచార్జి విజంం రామానాయుడు, కౌన్సిలర్లు అందె ప్రత్యూషా,పుట్టా లక్ష్మీకాంతమ్మ, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి , మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా, సుభానీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, బిజెపి టౌన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్, నియోజకర్గం మహిళా అధ్యక్షురాలు షేక్,ఫర్వీన్, చేనేత డైరక్టర్ తాళ్ళ స్వామి, టౌన్ ఆర్గనైజర్ సెక్రటరీ సుబహానీ,టౌన్ మైనార్టీ అధ్యక్షులు సందాని, మైనార్టీ టౌన్ ఉపాధ్యక్షులు అక్తర్, షబ్బీర్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి కాలేషా, ఫిరోజ్,టౌన్ మైనార్టీ ఆర్గనైజర్ సెక్రటరీ అల్తాఫ్, హనీఫ్ పాల్గొన్నారు.

## నీలం సొసైటీ నాగ శోభన్ ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలు



**ముత్తుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీ వెడిచర్లమెట్ట గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నీలం సొసైటీ నాగ శోభన్ ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం చిన్న పిల్లలతో స్టేజి డాన్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నీలం సొసైటీ ఛైర్మన్ కూరపాటి విజయరాజు, లీగల్ అడ్వైజర్ ఓంకారం వెంకట్రాజు, జిల్లా అధ్యక్షులు శ్రీలేఖ, జనరల్ సెక్రెటరీ సౌజన్యలు విచ్చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు నాగ శోభన్ ప్రతి సంవత్సరం ఇదే విధంగా పండుగ సంబరాలు జరుపుకుంటామని ఈ సంవత్సరం నీలం సొసైటీ సహకారంతో ప్రైజ్ నగదు, అదే విధంగా గిఫ్టలను అందజేస్తున్నామని తెలిపారు. ముగ్గుల పోటీల్లో ఫస్ట్ ప్రైజ్ 3 వేల రూపాయలు సెకండ్ ప్రైజ్ 2 వేలు, థర్డ్ ప్రైస్ 1000 రూపాయిలు చొప్పున అందజేసి నాలుగొవ ప్రైజ్ కూడా ప్రకటించారు. నీలం సొసైటీ ద్వారా శోభన్ ఆధ్వర్యంలో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొని ఉత్సాహంగా ఆనందంగా జరుపుకున్నామని తెలిపారు.

## సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అన్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్..



**ముత్తుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అన్న మహోన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని మండల టిడిపి యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం కృష్ణపట్నంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు, పరిపాలనలో ప్రజాసేవను ప్రతిష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు ఎన్టీఆర్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు, రెండు రూపాయల అన్నం పథకం వంటి విప్లవాత్మక నిర్ణయాలతో పేదల గుండెల్లో దేవుడిగా నిలిచారని గుర్తు చేశారు. తెలుగు భాష, సంస్కృతి, స్వాభిమానాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొనిగి ఆనందయ్య, కృష్ణపట్నం దేవస్థానం ఛైర్మన్ మామిడాల శ్రీనివాసులు, కృష్ణపట్నం టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రూరల్‌లో ఘన నివాళులు



**నెల్లూరు రూరల్ జనవరి 18 ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరిం చుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన దార్శనిక నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్లు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, శంషుద్దీన్, కో క్లస్టర్ ఇంచార్జ్ రామ్మోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరవ శ్రీనివాసులు, 26వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు పురుషోత్తం యాదవ్‌తో పాటు టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, వడ్లమూడి రమేష్ చౌదరి, మురళి రెడ్డి, బండి రమేష్, తేజేష్ రెడ్డి, జాఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలు మన సంస్కృతికి చిహ్నాలు



**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త** గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలులో భాగంగా భారతీయ సంప్రదాయ క్రీడలైన గ్రామీణ క్రీడలను మరిచిపోతున్న ఈ రోజుల్లో పట్టణ వాసులకు గ్రామీణ క్రీడల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామీణ క్రీడలైన కోడిం బిళ్ళ, బొంగరాల ఆట, గోలిలాట, బెలూన్ గేమ్స్, తదితర క్రీడలను ఆదివారం గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ బంగారం కొత్తది బాగుంటుంది బట్టలు కొత్తవి బాగుంటాయి ఫోన్ కొత్తది బాగుంటుంది కానీ బియ్యం మాత్రం పాతవే బాగుంటాయని ఎందుకంటే పాత బియ్యమే ఆరోగ్యానికి శ్రేష్టకరమని అలాగే పాతకాలం నాటి ఈ సాంప్రదాయ గ్రామీణ క్రీడలు ఈ కొత్త తరానికి పరిచయం చేయడం ద్వారా వారిలో నైతికతను క్రీడా స్ఫూర్తిని మానవత్వాన్ని పెంపొందించవచ్చని అన్నారు. యోగ, ఆధ్యాత్మిక గురువు కట్ట మురళీకృష్ణ కట్టా రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ సేవలలో మాత్రమే కాక ప్రతిభవంతులను ప్రోత్సహించడం గ్రామీణ క్రీడలను పనిచేయడం వంటి అన్ని రంగాలకు సంబంధించిన అంశాలలో తన ఉనికిని చాటుకుంటుందని ఎలాంటి ప్రగతి సేవ సంస్థకు ప్రజలందరూ తోడ్పాటు అందించడం ద్వారా ఒక మంచి సమాజాన్ని నిర్మించవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు పిడి కరిముల్లా, టీచర్ మామండూరు రాధయ్య, ఆర్టీసీ నాగేశ్వరరావు పిల్లిల శ్రీనివాసులు, నవీన్ జయకుమార్ రమేష్ బేకరీ అధినేత రమేష్, నాగరాజు, కెఆర్ఎం విజయ్ వెంకట్రావు నాగేంద్ర, వివిధ డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన ఉద్యోగులు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక సేవలు అభినందనీయం



**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త** మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు గూడూరు జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్నామని జెవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనము నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నంది మండలం బాలకృష్ణం రాజు దాతృత్వంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణం రాజు మాట్లాడుతూ జేవివి వారు చేసే సేవా కార్యక్రమాలకు నా సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేయటమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మాలాంటి వారిని భాగస్వాములుగా చేస్తూ మంచి కార్యక్రమాలు చేస్తున్నారని ఇకముందు కూడా జేవివి వారితో కలిసి అనేక మంచి కార్యక్రమాలు చేస్తానని నాకు గర్భిణీ స్త్రీలకు, దివ్యాంగ సోదరులకు సేవ చేసే అవకాశం కల్పించిన జెవివి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. జె.వి.వి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, పురుషోత్తమరావు, రామ మోహన్, చెంచు నారాయణ, రజనీకాంత్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవి రావు ఫౌండేషన్ జాతీయస్థాయిలో సేవలు అందించాలి

**- మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం**



**కోట, జనవరి 18 ప్రభాతవార్త** ఎంవి రావు ఫౌండేషన్ రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో సేవలు విస్తరించారని మాజీ ఎంఎల్‌సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం కోరారు. ఆదివారం కోట మండలం చెందోడు గ్రామంలో ఎంవి రావు ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆ సంస్థ 10వేల 500కు పైగా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. సమాజంలో విద్యార్థులకు విద్యతో పాటు సేవాభావాన్ని నేర్పించాలని సూచించారు. 48 మంది ఉపాధ్యాయులతో పాటు కోట ఎంఇఓ మస్తానయ్యను, వాకాడు ఎంఇఓ నసీంఆలీ, చిట్టమూరు ఎంఇఓ పివికృష్ణయ్య, ఇందుకూరుపేట ఎంఇఓ సునీల్‌కుమార్‌లకు రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఇస్రో శాస్త్రవేత్తలు, కోట ట్రాన్స్‌కో ఎడి చిన్నయ్య, ఎంవి రావు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పాల్గొన్నారు. అంతకుముందు ఆ సంస్థ ఛైర్మన్ లీలామోహన్‌కృష్ణను అవార్డు గ్రహీతలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సమాజంలో కలిసిపోవాలి



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు రౌడీమేలా కార్యక్రమం నిర్వహించారు. సత్ప్రవర్తనతో ముందుకు సాగితే మీ భవిష్యత్తు బాగుంటుందన్నారు. మారకపోతే మీ పరిస్థితి ఇంతేనని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాలరావు, తదితరులు ఉన్నారు.

## సంక్షేమ యుగానికి ఆధ్యుడు దివంగత నేత ఎన్టీఆర్



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం.. పేద ప్రజలే దేవుళ్లు అని భావించి దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలం నేడు దేశానికి ఆదర్శంగా నిలిచాయని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం దివంగత నేత 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆయనే అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు దేశమంతా అమలవుతున్నాయన్నారు. ముఖ్యంగా మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అన్నారు. 43 సంవత్సరాల క్రితం ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశమంతా అమలవుతున్నాయంటే ఆయన విజనరీ ఎటువంటిదో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు రాము, విజయ్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసులు, శివకుమార్, మురళీకృష్ణారెడ్డి, మురళి, రోశయ్య, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## గడ్డివామి దగ్ధం.. రూ. 50 వేలు ఆస్తి నష్టం



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు గ్రామం సిరిచాపల వీధిలో నివాసం ఉంటున్న నెల్లూరు శివకృష్ణకు చెందిన సుమారు 8 ఎకరాల గడ్డివాము ఆదివారం తెల్లవారు జామున అగ్నిప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్నా బాధితులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ నుంచి హెడ్ కానిస్టేబుల్ కె. చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు ఇలియాజ్, మల్లికార్జున, మధు, హోంగార్డ్ వెంకయ్యలు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో సుమారు 50 వేలు ఆస్తి నష్టం సంబవించిందని బాధితులు తెలిపారు. సకాలంలో ఫైర్ సిబ్బంది రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## గంగవరంలో అన్నదానం



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు గూటూరు శ్రీధర్‌నాయుడు సహకారంతో ఎన్టీఆర్ వీరాభిమాని బుధవరపు శివకుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరాలుగా శివకుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నారన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరులోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం కోవూరు పట్టణంలో ఉదయం 8.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గంగవరం, పోతిరెడ్డిపాలెం, చిన్న పడుగుపాడు, పెద్ద పడుగుపాడు, కోనమ్మతోట ఎన్టీఎస్ గేట్ ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి ట్రాన్స్‌కోకు సహకరించాలన్నారు.

## ఒకటవ డివిజన్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 18, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ పరిధిలోని 1 వార్డ్, నవలాకులతోట నాలుగవ మైలు సెంటర్లో, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ డివిజన్ ఎండి జావిద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా దివంగత నేత, ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఎండి జావిద్‌తో పాటు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు జానకి రామయ్య, సుబ్బరామయ్య, శేషు, రాజా, షరీఫ్, వెంకటేశ్వర్లు నాయుడు, ప్రసాద్ నాయుడు, గౌరీ, పురుషోత్తం, పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, గోపి, బాబు, మణి, రాజేష్, రమణ, మునిరత్నం, షాహుల్, మజహర్, రమేష్, శ్రీకాంత్, వంశీ, ఇమామ్ హుస్సేన్, ఖాజా మొహిద్దీన్, మోహన్, సర్దార్, రాము, పద్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**పొదలకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** యుగపురుషులు యుగానికి ఒక్కరే పుడతారని అది నందమూరి తారక రామారావు ఒక్కరేనని పొదలకూరు పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు మస్తాన్ బాబు అన్నారు. పొదలకూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మస్తాన్ బాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడులు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని నలు దిశల వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పేదలకు పరిపాలనను దగ్గర చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, రూ. 30లు పెన్షన్ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమానికి నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి, అడపాల సుధాకర్ రెడ్డి, కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, సాదం గిరీష్, కలగట్ల సందీప్, వెంపులూరు అరుణ, ఆదాల సుగుణమ్మ, అంతటి పెంచల నారాయణ, కరియావుల శ్రీనివాసులు నాయుడు, బాదుల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు సుధాకరరావు



**పొదలకూరు, జనవరి 18, ప్రభాతవార్త** మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బి.చర్లోపల్లి లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం. సుధాకర రావు ఎం.వి. రావు ఫౌండేషన్ విద్యానగర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. తను పనిచేసిన పాఠశాలలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడ్డారు. వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో ఆయన ముందంజలో ఉండేవారు విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధన చేయుటకు బోధన అభ్యాసన సామాగ్రి ద్వారా, ఆట, పాటల ద్వారా, కృత్యాల ద్వారా ప్రాజెక్ట్ లద్వారా, క్విజ్‌ల ద్వారా, విద్యార్థి కేంద్రీకృత విధానం ద్వారా, క్షేత్ర పర్యటనల ద్వారా బోధన చేశారు. వినూతన బోధన పద్ధతులలో భాగంగా కంప్యూటర్, గూగుల్, యూట్యూబ్, గూగుల్ ట్రాన్సలేటర్, డిక్షనరీ యాప్‌లను ఉపయోగించి బోధన చేశారు. ప్రతిరోజు బడికి రాని పిల్లలను వాళ్ళ ఇంటికి వెళ్లి బడికి తీసు కొని వచ్చారు. మండలంలోని మూడు పాఠశాలల విద్యార్థులకు విద్యా సామాగ్రి తన సొంత నిధులతో ఇచ్చారు. జడ్పిజిహెచ్ఎస్ పొదలకూరు 10వ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు యుటిఎఫ్ టెస్ట్ పేపర్స్ తన సొంత నిధులతో ఇచ్చారు.తను పని చేస్తున్న పాఠశాలకు 11 మంది దేశనాయకుల ఫోటోలు, 2 కుర్చీలు, బోధన అభ్యాసన సామాగ్రి పెట్టెను బహుకరించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటారు. వారి ఉత్తమ సేవలకు గాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఉత్తమ ఉపాధ్యాయుడు 2026 కు విద్యానగర్ కేంద్రంగా ఉన్నవిద్యావేత్త, సేవాతత్పరుడు ఎం.వి.రావు పేరు మీద స్థాపించిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఛైర్మన్ ఎం. లీలా మోహన్ కృష్ణ ఎంపిక చేయడం జరిగింది. జనవరి 18వ తేదీ ఆదివారం విద్యానగర్‌లోని శ్రీ విద్యా వికాస్ కళా వేదికలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం చేతుల మీదగా సన్మానం చేసి పురస్కారం ప్రధానం చేయడం జరిగింది . ఈ పురస్కారం తీసుకున్న ఉపాధ్యాయుడు సుధాకర రావును గ్రామస్తులు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

**కోట, జనవరి 18 ప్రభాతవార్త** తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే రాజ్యాధికారాన్ని చేపట్టి చరిత్ర సృష్టించడం ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమయిందని తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. ఆదివారం కోటలోని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలు గౌరవానికి ప్రతిరూపమన్నారు. సినిమాల్లో రాముడు, కృష్ణుడి పాత్రలు పోషించి ప్రజలకు దేవుడయ్యారని కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చి పేదలకు అండగా నిలబడ్డారని చెప్పారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి నూతన దిశ చూపారని, సామాన్యుడికి పాలనను చేరువ చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలే నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, వెంకన్న పాలెం సర్పంచ్ మధుయాదవ్, నెల్లూరు మోహన్‌రెడ్డి, ఎంపిటిసి షంషుద్దిన్, సురేష్, సుహాసిని, పోలమ్మ పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త –వైద్యం** నేడు విద్యుత్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల నుండి నేరుగా సమస్యలను స్వీకరించి, వాటిని సత్వరంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 8.30గంటల నుండి 9.30గంటల వరకు విని యోగదారులు 0861-2320427 నెంబర్‌కు ఫోన్‌చేసి తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియ జేయవచ్చని ఆయనతెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని వినియోగదారులందరూసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉపాధి పథకం నిధులు కేంద్రమే భరించాలి



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకానికి జాతి పిత మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలని కోవూరు మండలంలో సీపీఎం నాయకులు కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఆదివారం సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు ఆయన మాట్లాడుతూ 2005 సంవత్సరం నుంచి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత పేదలకు పనులు కల్పిస్తూ జీవనోపాధిని ఇస్తుందన్నారు. అటువంటి పేదలకు ఉపయోగకర చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి కుట్ర పన్ని నిధులు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వంపై భారాన్ని వేసి పేదల బతుకులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇటువంటి కొత్త బిల్లును కార్మికులు, రైతులు, పార్టీ సానుభూతిపరులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గాంధీజీ పేరును ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శేషయ్య, నేతలు బుజ్జయ్య, రమేష్, హరి, అఫ్రోజ్, బాబు, పెద్దన్న, మల్లికార్జునరెడ్డి, యస్థాని, తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగు వారి ఆరాధ్య దైవం అయిన దివంగత నేత ఎన్టీఆర్ బడుగు బలహీనవర్గాల్లో నూతన చైతన్యం తెచ్చారని మం డల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి పేర్కొన్నారు. కోవూ రులోని పెళ్లకూరు కాలనీ, బజార్ సెంటర్ ప్రాం తంలో ఆదివారం ఆ మహనీయుని 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన పథకాలు నేడు భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలవుతు న్నాయన్నారు. తెలుగుదేశం పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడైన ఆమహనీయుని పాలన స్వర్ణయుగంగా ఉండేదన్నారు. అప్పట్లో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కరణాలు మున్సీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్ర బాబు నాయుడు ముందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగు తున్నారన్నారు.40 సంవత్సరాలఅనుభవం వున్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావడంరాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రిఎప్పుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా రాష్ట్ర అభివృద్ధికే తపన పడు తున్నారన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు చొరవ తీసుకుంటున్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సుధా కర్‌రెడ్డి, పార్టీ నేతలు అశోక్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, సుధాకర్‌రెడ్డి, సాయిరెడ్డి, వెంకటేశ్వర్లు, బాలరవి, నాటకరాణి వెంకట్, హరి, వై.మదన్‌రెడ్డి, ఎం. సుధాకర్, రవిచంద్ర, సాధిక్, నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ ఎన్‌టిఆర్



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన తెలుగు ప్రజల ఆరాధ్యదైవంగా టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామా రావు నిలిచారని మాజీ మున్సిపల్ ఛైర్మెన్, ప్రజా వైద్యులు ఎన్.ప్రభాకర్ నాయుడు తెలిపారు. పట్టణంలోని ప్రభాకర్‌నాయుడు ప్రజావైద్య శాలలో ఆయన ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ సినీరంగంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమునిగా పద్మశ్రీ, నటరత్న వంటి పురస్కారాలను అందుకొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు, కీర్తి ప్రతిష్టలు పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్‌బాష, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిలో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు





**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త** అటు సినీరంగంలోను,ఇటు రాజకీయ రంగంలో రారాజు వెలుగొందిన మహనీయుడు దివంగతనేత నందమూరి తారకరామారావు అని బుచ్చిరెడ్డిపాళెం టౌన్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య , హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి కొనియాడారు.ఎన్‌టిఆర్ 30 వ వర్ధంతి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం గోపాల్‌రెడ్డి పార్కువద్ద జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతు ఈకార్యక్రమాన్ని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.. మహిళలకు ఆస్తి హక్కు కల్పించన మహనీయుడు ఎన్‌టిఆర్ అని ఆమె కొనియాడారు. ఎన్‌టిఆర్ స్దానిక సంస్దలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. తెలుగుజాతి గౌరవాన్ని దశదిశలా వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి అని ఆమె కొనియాడారు. అనంతరం జొన్నవాడ దేవస్దానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు ప్రజలలో రాజకీయ చైతన్యం తెచ్చిన మహనుభావుడు ఎన్‌టిఆర్ అని ఆయన కొనియాడారు.రెండు రూపాయాలు కిలో బియ్యం,పేదలకు పక్కాగృహాలు, పెన్షన్ పంపీణి వంటి సంక్షేమపథకాలు ప్రవేశెపెట్టి సంక్షేమమనే పధానికి నిర్వచనం చెప్పిన మహన్నత వ్యక్తి అని కొనియాడారు. క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు మాట్లాడుతు ఎన్‌టిఆర్ లేని లోటు తీర్చలేనిదని అన్నారు. తెలుగువారి జాతి కీర్తి ప్రతిష్టలు దశదిశలా వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈకార్యక్రమంలో పేద ప్రజలకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కనిగిరి రిజర్వాయర్ నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృషా వింజం రామానాయుడు, దొడ్ల కోదండరామిరెడ్డి ,దుగ్గిశెట్టి హరినాద్,కిషోర్, క్లష్టర్ ఇంచార్జి ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, మైనార్టీనాయకులుసుభానీ, దశరధ్, అక్తర్, చెంబేటి ప్రసాద్,మురళీ, మాల్యాద్రి పాల్గొన్నారు.

## అల్లిపురంలో చోరీ

**నెల్లూరు క్రైమ్, జనవరి 18, ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి 8 సవర్ల బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన సంఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లిపురం భగవాన్ వెంకయ్య స్వామి లేఔట్‌లో చోటుచేసుకుంది. దామర్ల రమణయ్య గత కొన్నేళ్లుగా భగవాన్ వెంకయ్య స్వామి లేఔట్ లో నివాసం ఉంటున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి శనివారం రాత్రి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో ఆదుర్దాగా లోపలికి వెళ్లి పరిశీలించారు. ఇంట్లోని బీరువాలో ఉంచిన సుమారు 64 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే ఆదివారం ఉదయం నెల్లూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని వేలిముద్రలు, ఆధారాలను సేకరించారు. రూరల్ సీఐ గుంజి వేణు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మాజీ సైనికుల పుప్పాల నరసింహారావుకు వీడ్కోలు



**కావలి, జనవరి 18 ప్రభాతవార్త :** కావలి శాంతినగర్‌కు చెందిన మాజీ సైనికులు, శ్రీహరికోట షార్ విశ్రాంత ఐఎస్‌ఆర్‌ఓ పుప్పాల నరసింహారావు(93) అంత్యక్రియలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా అంతిమయాత్ర రథాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించి బాణసంచాపేల్చుతూ నరసింహారావు అంతిమయాత్రను కొనసాగించడం జరిగింది. ఈకార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి, పలువురు ప్రముఖులు, కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొని నరసింహారావు పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## పేద ప్రజల గుండె చప్పుడు 'స్వర్గీయ ఎన్టీఆర్'



**సైదాపురం, జనవరి 18, ప్రభాతవార్త** పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి ప్రజల గుండెచ ప్పుడుగా చరిత్రలో చిరస్థాయిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు నిలిచిపోయారని టీడీపీ నాయకులు తెలిపారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని చాగణం గ్రామంలో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, బి.జనార్ధన్‌రెడ్డి, కందాటి జయరాఘవరెడ్డి, కందాటి రాఘవేంద్రరెడ్డి, మల్లి సిద్దయ్య, వై.వెంకటేశ్వరరావు, భక్తవత్సల్, వెంకటకృష్ణయ్య, మంకు శివరామయ్య, కావేటి నరసింహులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురష్కారానికి తాళ్లపాలెం ఎంపిక



**వింజమూరు, జనవరి 18, ప్రభాతవార్త** వింజమూరు బీసీ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు తాళ్ళపాలెం సుబ్రహ్మణ్యం ఎంవీ రావు ఫౌండేషన్ ఉమ్మడి రాష్ట్రాల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని విద్యా నగర్‌లో విద్యా వికాస్ కళా వేదికలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం, ప్రముఖులు చేతుల మీదుగా అందుకున్నారు. సుబ్రహ్మణ్యంను శాలువా పూలమాలతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం తన విద్యా బోధనను వినూత్నంగా చేసి విద్యార్థులలో అంతర్గతంగా ఉన్న నైపుణ్యాలను వెలికితీసే విధంగా చేస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యార్థులకు ఆయన అందించిన కార్యక్రమాలే ఆయనకు ఈ అవార్డు రావడానికి కారణమైందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులలో ఉ న్న గుణాత్మకతను గుర్తించి వారిలోని ప్రతిభను బయటకు తీసేందుకు కృషి చేసినట్లయితే విద్యార్థుల యొక్క భవిష్యత్తు బంగారమయం అవుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ ప్రతి తెలుగు వాడి గుండె చప్పుడు



**వింజమూరు, జనవరి 18, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు ప్రతి తెలుగు వాడి గుండె చప్పుడు అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని వింజమూరులోని పాత బస్టాండ్ సెంటర్లో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి , మండల తెలుగుదేశం పార్టీనేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం నేతలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరమ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అన్న ఎన్టీ రామారావు రాజకీయ రంగంలో తొలి సారిగా అడుగుపెట్టి పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారాన్ని చేపట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తెలుగు ప్రజల గుండె చప్పుడును గల్లి నుండి ఢిల్లీ వరకు చాటి చెప్పాడని ఆయన అన్నారు. తెలుగు భాష పైన ఉన్న మమకారంతో తన పార్టీకి తెలుగుదేశం అని పేరు పెట్టి తెలుగు జాతి గౌరవాన్ని కాపాడారని తెలిపారు. తెలుగు ప్రజల సంక్షేమం కోసం అనేకమైన సంస్కరణలను ప్రవేశపెట్టిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు అన్నారు. తొలి సారిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం కోసం మాండలిక వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అదే విధంగా జనతా వస్త్రాలు చౌక ధరల దుకాణాలు తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. కేవలం రాజకీయ రంగంలోనే కాకుండా సినీ వినీలాకాశంలో తిరుగులేని నాయకునిగా వెలుగొందారన్నారు. ప్రపంచ చరిత్రలోనే మకుటం లేని మహారాజుగా సినీ జగత్తును ఓలలాడించిన మహనీయునిగా కీర్తికెక్కారన్నారు. శ్రీరాముడన్న శ్రీ కృష్ణుడన్న శ్రీ వెంకటేశ్వర స్వామిగా అనేక అవతారాలను తాను చిత్ర రంగంలో పోషించి ఆ దేవతలందరూ ఇలానే ఉంటారా అనే విధంగా నటించిన మహ నటునిగా అజయమానంగా నిలిచిన వ్యక్తి నందమూరి తారక రామా రావు అన్నారు. ఎంపీపీవనిపెంట హైమావతి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, పలువురు వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రానికి చేసిన సేవలను బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడారు. సొసైటీ డైరక్టర్లు కోదూరు నాగిరెడ్డి, గని శ్రీనివాసులు నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ ఎమ్మెస్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ క్లష్టర్ కన్వీనర్ చేబ్రోలు వసంతరావు, మాజీ సొసైటీ డైరక్టర్ కర్ణం శ్రీనివాసులు నాయుడు, కో క్లష్టర్ ఇన్‌చార్జి పి.మాల్యాద్రి, షేక్ ఖాజావలి, అబ్దుల్ నబీ, మహబూబ్ భాషా, తిరుపతి ఆచారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య, జి.నవీన్, దుద్దుకూరి శ్రీనివాసన్ రెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, గురజాల వాసు నాయుడు, గణపం సుదర్శన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**చిల్లకూరు, జనవరి 18, ప్రభాతవార్త** చిల్లకూరు మండల కేంద్రంలోని దర్గా సెంటర్ ప్రాంతంలో ఆదివారం తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నలుదిశల చాటిన మహనీయుడు, నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, దాసరి రాంప్రసాద్ యాదవ్, జానకి రామిరెడ్డి, దువ్వూరు వినయ్ రెడ్డి, చేతుల మీదుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లంకొండ సోమశేఖర్, మల్లికార్జున్, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, మునిశేఖర్ గౌడ్, రాజా, గంగాధర్, నవీన్, వినోద్, సుబ్బయ్య, సురేష్, మధు, బలరామయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్



**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త** పేదవాడి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాలనే ఆలోచన చేసి వాటిని సమకూర్చిన మొదటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విద్యావాంతులకు, యువతి యువకులకు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని గూడూరు శాసన సభ్యులు డా.పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సొసైటీ సెంటర్, గూడూరు పట్టణం నందు గల స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు నటుడిగా అద్భుతమైన పాత్రలు పోషించి విశ్వ విఖ్యాత నట సార్వభముడు గా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారం లోకి వచ్చి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. అయన ముఖ్యమంత్రిగా పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈరోజు దేశమంతా అమలు అవుతున్నాయి. దేశంలోనే మొట్టమొదటి సారిగా అయన మన రాష్ట్రంలో వితంతువులకు, వికలాంగులకు, వృద్దులకు పెన్షన్లు ప్రవేశపెట్టారు. అదేవిధంగా పేదలకు కనీస అవసరాలైన కూడు గూడు గుడ్డ సమకూర్చాలని తలంచి వారి కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, సగం ధరకే చీర, దోవతి పథకాలు ప్రవేశ పెట్టారు. పేదలకు రేషన్ కార్డును దేశంలోనే మొట్టమొదటి సారిగా డాక్టర్ నందమూరి తారక రామారావే ప్రవేశ పెట్టారు. అదే విధంగా గురుకుల పాఠశాలలు, మహిళకు ఆస్తిలో సమాన హక్కు, రైతులకు 50 రూపాయలకే విద్యుత్, మహిళా విశ్వీద్యాలయం, ఆరోగ్య విశ్వ విద్యాలయం ఎర్పాటు, మాండలిక వ్యవస్థ, సహకార రంగంలో సింగిల్ విండో వ్యవస్థ ఎర్పాటు లాంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొచ్చారు. డబ్బు ఉన్నవారే మెడిసిన్, ఇంజినీరింగ్ చదివే అవకాశం ఉండేది అటువంటిది ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ విధానాన్ని మార్చి ఎంసెట్ విధానాన్ని ప్రవేశ పెట్టి పేద వారు సైతం డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యే అవకాశం కల్పించారు. దేశమంతా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా స్థానిక సంస్థలలో మహిళలకు, బిసిలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అనేకమంది మహిళకు, బిసిలకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించారు. ఇది కూడా ఈరోజు దేశం అంతా అమలు అవుతుందన్నారు. 45 సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన అనేక పథకాలు దేశం అంతా అమలు అవుతున్నాయంటే అయన విజనరీ ఎటువంటిదో అర్థమవుతుంది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మనందరం అయన ఆశయ సాధనకు పునరంకితం అవ్వాలి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మకాయల నరసింహులు క్లస్టర్ ఇంచార్జ్, వీరుబోయిన వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్, కాకాని తిరుపాలు యూనిట్ ఇంచార్జ్, మండపాటి చైతన్య బియల్ఏ, గుణకాల నరసయ్య బియల్ఏ,విజయ కుమార్ బి.ఎల్.ఏ, బొర్రాశ్రీనివాసులు బి.యల్.ఏ, కడియంపాటి వెంకటేశ్వర్లు బి.యల్.ఏ, పేరుబోయిన రమేష్, బొడ్డు ప్రసాద్, వెర్రు రఘురామయ్య మాజీ కౌన్సిలర్, కడియాల శంకరయ్య, మనోహర్ రెడ్డి, అర్జున్ రావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలే మా ఊపిరి



**నెల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త –వైద్యం** నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. సుమారు 300 మందికి పైగా కార్యకర్తలు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం నర్తకి సెంటర్లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఆ తర్వాత పేదలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి నారాయణ మాట్లాడారు. సినీ రంగంలో పౌరాణిక, జానపద పాత్రలకు ప్రాణం పోసి మకుటం లేని మహారాజుగా వెలుగొందడమే కాకుండా, రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ ఒక విప్లవం సృష్టించారని పేర్కొన్నారని, తెలుగువారికి కూడు గుడ్డ, నీడ కల్పించాలనే సంకల్పంతో 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆస్తిలో మహిళలకు 50 శాతం హక్కు కల్పించిన ఘనత ఆయనదేనని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు నాణ్యమైన ఇళ్లు, బియ్యం అందిస్తున్నారని, ఎన్టీఆర్ ఆశయాలను తామంతా కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర, కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మీనాయుడు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ జెడ్ శివ ప్రసాద్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, మామిడాల మధు, ధర్మవరపు సుబ్బారావు, దోర్నాల హరిబాబు, దర్శి హరికృష్ణ, పనాబాక భూలక్ష్మీ, ఐటీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు రసూల్, తిరుమల నాయుడు రాష్ట్ర ముఖ్య నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సలాం



**వింజమూరు, జనవరి 18, ప్రభాతవార్త** వింజమూరు మండలం గుండె మడకల బాలుర ఉన్నత పాఠశాల బయాలజీ స్కూల్ అసిస్టెంట్ ఎస్‌కే అబ్దుల్ సలాం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం విద్యా నగర్‌లోనే కళా నివేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఎంవీ రావు ఫౌండేషన్ సభ్యులు చేతుల మీదుగా ఉపాధ్యాయుడు అబ్దుల్ సలాం అవార్డును ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అబ్దుల్ సలాంను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా విఠపు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అబ్దుల్ సలాం పాఠశాలలో తనదైన శైలిలో బోధన గావిస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల ఏ విధంగా సిద్ధం కావాలో సూక్ష్మంగా అర్థమయ్యేలా వివరించడం ఎలాంటి పద్ధతులను అవలంబించినట్లయితే విద్యార్థులు ఉత్తమ స్థాయిలో రాణించేందుకు వీలుంటుందని ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఎంవీ రావు ఫౌండేషన్ విద్యా ప్రదాత ముప్పవరపు వెంకటేశ్వరరావు, విశ్రాంత అధ్యాపకులు ఆదిలక్ష్మీ పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి 18 సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది గుంటూరు జిల్లా ఫిరంగిపురం మున్నంగి రాజులు సామ్రాజ్యం జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన కోరారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారబోతోంది



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త –వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకెళ్తోందని ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటన లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించిన గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా కాంప్లెక్స్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి చారిత్రక మైలురాయిగా నిలుస్తుందన్నారు. AM Green (గ్రీన్‌కో గ్రూప్) ఆధ్వర్యంలో సుమారు ..15,600 కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేలకు పైగా ఉద్యోగ అవ కాశాలు కలగనున్నాయని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన యువతకు 20 లక్షల ఉద్యోగాల హామీ అమలులో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. 2027 నాటికి ఏటా 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి లక్ష్యంతోముందుకు సాగుతున్న ఈ ప్లాంట్ ద్వారా తయారయ్యే ఉత్ప త్తులు జర్మనీ తదితర దేశాలకు ఎగుమతి కానున్నాయని తెలిపారు. దీని వల్ల రాష్ట్రానికి భారీగా విదేశీ పెట్టు బడులు రావడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. రా ష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ గా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ప్రశంసనీయమని, దీనివల్ల భవిష్యత్తులో మరిన్ని అనుబంధ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు అయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి సృష్టి,పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతోదూరదృష్టితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బా బు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా వేడుకలు



**బిట్రగుంట జనవరి 18 ప్రభాతవార్త** పేదల పెన్నిధి, యుగపురుషుడు, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వర్ధంతి కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బోగోలు మండల టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టీఆర్ అభిమానులు కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పేదల పెన్నిధి, యుగపురుషుడైన ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎన్‌టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని, సామాన్యుల గుండెల్లో నిలిచిన ప్రజా నాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రూ.2 కే కిలో బియ్యం వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానాయకుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు.అదేవిధంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం సమన్వయంగా కొనసాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. యువతకు ఆశలు నింపే నాయకుడిగా మంత్రి నారా లోకేష్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే వివరించారు.అనంతరం పేద వారికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు.చలికాలంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు.తదుపరి భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ఎన్‌టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగోలు మండలం మండల పార్టీ అధ్యక్షుడు మలేపాటి నాగేశ్వరరావు, నాగులవరం సొసైటీ ప్రెసిడెంట్ చిలకపాటి వెంకటేశ్వర్లు, ఏఎమ్ సి డైరెక్టర్ లేల్లపల్లి సుధీర్ కుమార్, కోదూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, కుంచాల తిరుమలేష్, తెలుగు యువత అధ్యక్షుడు అన్నంగి ఆదిశేషయ్య, రావి విజయ్ కుమార్, ఐ టి డి పి అధ్యక్షుడు గోచిపాతల సంజయ్, బోగిరి ప్రభాకర్, మరియు కార్యకర్తలు,తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## 2రూ.బియ్యం ఇచ్చి పేదల ఆకలి తీర్చిన ఆద్యులు ఎన్టీఆర్



**కొడవలూరు, జనవరి 18 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగువారి హృదయాల్లో అజరామారం, వ్యక్తులు మరణించినా వారు ఆచరించిన విలువలు సజీవంగా నిలుస్తాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం రాజుపాళెం గ్రామంలో దివంగత నేత అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మరణించి మూడు దశాబ్దాలు దాటినా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. రామారావు సృష్టించిన తెలుగుదేశం అనే ప్రజాహిత రాజకీయ విధానం ఇప్పటికీ ఎప్పటికీ ప్రజలతో కలిసి ముందుకు సాగుతుందన్నారు. సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ ఆద్యులని ఎమ్మెల్యే కొనియాడారు. ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నింపాలని ఉద్దేశంతో మార్చి 29 న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో మహనేత ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు.మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చి మహిళ సాధికారతకు ఎన్టీఆర్ కొత్త అధ్యాయం రాశారన్నారు. కూడు, గూడు, గుడ్డ తెలుగుదేశం పార్టీ విధానమని పేదల ఆకలి తీర్చేందుకు 2 రూపాయలకే కిలో బియ్యంతో పాటు రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు పక్కా ఇళ్ళు నిర్మించి యిచ్చిన ఘనత మహానేత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. మండల వ్యవస్థ ద్వారా పరిపాలన వికేంద్రీకరణ చేపట్టి స్థానిక పరిపాలనలో బలహీన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్టీఆర్ రాజ్యాధికారం కనిపించారని ఆమె తెలిపారు. తెలుగుగంగ ద్వారా రాయలసీమ సాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు తెలంగాణలో పటేల్‌పట్వారి వ్యవస్థ రద్దు చేసి సుపరిపాలనకు మార్గం సుగమం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ సారధ్యంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మహానేత ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని ప్రశంసించారు. వారసత్వం అంటే తండ్రి, తాతల సంపద పంచుకోవడంలోనే కాదు వారి ఆశయ సాధనలో సైతం అంటూ యువనేత లోకేష్ ఆచరణలో నిరూపిస్తున్నారని కొనియాడారు. అనంతరం పేదలకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కొడవలూరు మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీవీయన్ శేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మండపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరకట మల్లికార్జున్, భూలోకం విజయ్ కుమార్, మండపాటి రమణ రెడ్డి, తువ్వర ప్రవీణ్, బండి కిరణ్ కుమార్, కోడూరు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,మండల నాయకులు, సర్పంచులు,యువ నాయకులు కోవూరు వెంకీ, క్లస్టర్ యూనిట్, బూతు కమిటీ కన్వీనర్లు మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## వైద్య వీర రాఘవస్వామిని దర్శించుకున్న కోవూరు ఎమ్మెల్యే





**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** మౌనీ అమావాస్య పర్వదినం సందర్భంగా నెల్లూరు నగరం రామ్ నగర్‌లో ఉన్న వేమాలశెట్టి బావి సమీపంలో ఉన్న వైద్య వీర రాఘవ స్వామి ఆలయానికి ఆదివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వేమాలశెట్టి బావిలో బెల్లం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఆశీర్వచనం అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. రూరల్ ఇన్‌చార్జి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కార్పొరేషన్ ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్,మాజీ మేయర్ భానుశ్రీ, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాసయాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డిలు ఉన్నారు.

## ఎన్టీఆర్ ప్రతి తెలుగువాడి గుండె చప్పుడులో జీవించి ఉన్నాడు



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త** సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే సిద్దాంతంతో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మ గౌరవానికి ప్రతీక అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో ఆదివారం దివంగత నేత ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా పేదలకు అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత నేత ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రతి తెలుగువాడి గుండె చప్పుడులో జీవించి ఉన్నాడన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మనకు వదిలి వెళ్లిన ఆస్తి కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదని, తెలుగువాడి ఆత్మగౌరవం కూడా ఉందన్నారు. పేద వాడి ముఖంలో చిరునవ్వు చూడడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ సీనియర్ జెట్టి మదన్‌రెడ్డి, చెంబేటి పెంచలయ్య, చిన్నయ్య, భరత్‌రెడ్డి, విన్నకోట రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ వనమ్మ, నజీర్, తదితరులు ఉన్నారు.

## కోవూరులో దోమల సమస్య చెబితే హేలనగా మాట్లాడతారా



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరులో దోమల సమస్య ఎక్కువగా ఉందని, దానిని పరిష్కరించాలని అధికారులకు చెబితే హేలనగా మాట్లాడడం ఎంతవరకు సబబని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కోవూరు పట్టణంలో గత నెల రోజులుగా దోమల సమస్య అధికంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించాలని ప్రజలు అధికారులను కోరుతుంటే వారు సమస్యను పరిష్కరించకపోగా హేలనగా మాట్లాడుతున్నారన్నారు. దోమల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ జ్వరాల బారిన పడుతున్నా అధికారులు స్పందించకపోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఐదు రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే తామే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఆయిల్ బాల్స్ వేసి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## యన్‌టిఆర్ 30 వర్ధంతి వేడుకలు



**కలిగిరి, జనవరి1, ప్రభాతవార్త;** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలనుకలిగిరి మండలంలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. యన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలంలోని అనేకగ్రామాలలో ప్రజలు యన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు జరుపుకొని ప్రజలకు స్వీట్లు పంచుకున్నారు. మండలంలోని పెద్దపాడులోయన్‌టిఆర్ వర్దంతి వేడుకలను తెలుగుతమ్ముళ్లు ఘనంగా నిర్వహించగా ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ తెలుగు ప్రజలు ఉన్నంతకాలం యన్‌టిఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరసాథయిగా నిలిచి పోతారన్నారు. ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు కావాలని ఘళమెత్తిన మహనీయుడు యన్ టిఆర్ అన్నారు.